# మనిషి జాడ



ఎమ్వీ రామిరెడ్డి

# మనిషి జాడ

ఎమ్వీ రామిరెడ్డి

**మువ్వా చినబాపిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ప్రచురణలు - 9**

పెదపరిమి, గుంటూరు జిల్లా - 522 236

మనిషి జాడ
ఎమ్వీ రామిరెడ్డి కవిత్వం

**MANISHI JAADA**
(Collection of Poems)
**M.V.Rami Reddy**
98667 77870

First Edition:
**7th February, 2009** (Poet's Birthday)

Copies: **1000**

Cover Painting :
Salvador Dolly

Cover Design :
**Brahmam**, Suryapet
98482 54745

Page Layout :
**Akshara Services**, Hyderabad
90002 88088

Printing :

For Copies :
**M.Rajyalakshmi,**
102, Sri Kota Residency,
Near Police Station,
Miyapur, Hyderabad -49.
&
All Main Bookshops

**Rs. 30/-**

# అంకితం

సాదాసీదాగా సాగిపోతున్న నా జీవితాన్ని కీలకమైన మలుపు తిప్పిన
సహృదయుడు, వ్యాపారవేత్త, రామ్‌కీ గ్రూపు ఛైర్మన్
శ్రీ **ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి** గారికీ-

విధినిర్వహణతోపాటు వ్యక్తిగతంగానూ నాకు కొండంత అండ
రామ్‌కీ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ
శ్రీమతి **ఆళ్ళ దాక్షాయణి** గారికీ-

# కృతజ్ఞతలు

డాక్టర్ పాపినేని శివశంకర్, కె.శివారెడ్డి, వాసిరెడ్డి నవీన్,
దర్భశయనం శ్రీనివాసాచార్య, పెనుగొండ లక్ష్మీనారాయణ,
బండ్ల మాధవరావు, గుడిపాటి, గొరుసు జగదీశ్వరరెడ్డి, పి.వెంకటనారాయణ,
ఆళ్ళ దశరథరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎ.పి.రెడ్డి, వై.వి.కృష్ణయ్య,
మువ్వా ఈశ్వరరెడ్డి (వాస్తుపండిట్), డాక్టర్ జె.చెన్నయ్య,
మోదుగుల పాపిరెడ్డి (న్యాయవాది), వాసుదేవరెడ్డి, వేణుగోపాలరెడ్డి,
పి.వినయ్‌కుమార్, పి.శ్రావణి, శైలజాహరిహరకుమార్,
బ్రహ్మం, వాణీరామారావు, వై.గోపిరెడ్డి, యాసీన్, అంజన్ ప్రసాద్ (సూర్యాపేట),
కె.ఎ.మునిసురేష్ పిళ్లై, కట్టా కోటిరెడ్డి, మేకా శ్రీధర్‌రెడ్డి, జూలూరు గౌరీశంకర్,
నన్ను ప్రోత్సహిస్తున్న బంధుమిత్రులు, సన్నిహితులు, సహోద్యోగులు...

నా ఆత్మీయ మిత్రురాలు, అత్తగారు, మా పిల్లల్ని పంచప్రాణాల్లా చూసుకుంటూ
హఠాత్తుగా వెళ్లిపోయిన అత్తయ్య **వంగా సీతారావమ్మ** గారు...

ఈ సంపుటిలోని కవితల్ని ప్రచురించిన పత్రికల యాజమాన్యాలు...

వీళ్లందరినీ ఎప్పటికీ మరచిపోలేను.

# మనిషి జాడను వెదుకుతూ

పుష్కరం తర్వాత మళ్లీ "మనిషి జాడ"ను వెదుకుతూ మీ ముందుకు!

జర్నలిస్టుగా పనిచేసిన కాలంలో స్వేచ్ఛగా కవిత్వం రాయలేకపోయాను. కారణాలనేకం. అందుకే రెండో సంపుటి ఇంత ఆలస్యం. రాయడం తగ్గించానేగానీ చదవడం ఏనాడూ మానలేదు.

కవిత్వం రాయడం మొదలుపెట్టిన తొలినాళ్లలో మా గురువుగారు డాక్టర్ పాపినేని శివశంకర్ ఒక మాట చెప్పారు– "నువ్వు అనుభూతి చెందని, ఏమాత్రం పరిచయం లేని విషయాన్ని కవిత్వంగా మార్చాలని ఎప్పుడూ ప్రయత్నించకు" అని. అప్పటికీ ఇప్పటికీ ఆ మాట నాకు వేదం. నూటికి నూరు అని చెప్పనుగానీ, తొంభై శాతం కవిత్వం నా అనుభవసారంలోంచి ప్రాణం పోసుకున్నదే.

ప్రస్తుతం వస్తున్న కవిత్వాన్ని చూస్తే నాకు ముచ్చటేస్తుంది. కొత్తవాళ్లు అద్భుతంగా రాస్తున్నారు. సీనియర్ కవులు ఎప్పటికప్పుడు కవిత్వంలో కొత్త అస్త్రాల్ని ఎక్కుపెడుతున్నారు. అందర్నీ చదువుతున్నాను. ఆ అధ్యయన సామర్థ్యంతోనే నేనూ కవిత్వం రాస్తున్నాను.

నా కవిత్వం గురించి ఇంతకన్నా నేను చెప్పాల్సింది లేదు. పెద్దలు, పాఠకులు ఇందులో సారమెంతో తేలుస్తారు.

కానీ నేను చెప్పదల్చుకున్న విషయం మరోటుంది.

నేను నాలుగో తరగతి చదివేటప్పుడే నాన్నగారు చనిపోవడం, పొలం అమ్ముకొని చదువుకోవడం, అందుకోసం అమ్మ ఇబ్బందులు పడటం... ఈ నేపథ్యంలోంచే ఓ ఆలోచన పుట్టింది. నాలాగే చదువుకోవడానికి ఇబ్బంది పడే విద్యార్థులకు చేయూతనివ్వాలన్న ఆ ఆలోచన నాతోపాటు పెరిగి పెద్దదై, నాకు ఆత్మీయనేస్తమైంది. అందుకే రాతలకే పరిమితం కాకూడదనీ, చేతల్లోనూ నన్ను నేను నిరూపించుకోవాలనీ తపించాను. దానికి ప్రతిరూపమే "మువ్వా చినబాపిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్"! పుష్కరం క్రితం ఈ ట్రస్టు, నా తొలి కవితాసంపుటి "బిందువు" ఒకేరోజు ఆవిష్కృతమయ్యాయి.

"మనిషి జాడ" ప్రచురించేనాటికి ట్రస్టు చాలా ఎదిగింది. మెరిట్ విద్యార్థులకు అవార్డులు, వైద్యశిబిరాలు, కుట్టుశిక్షణ, సెమినార్లు... ఇలా చాలా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోగలిగింది. ఈ సేవా కార్యకలాపాలే నా జీవితాన్ని మేలిమలుపు తిప్పాయి.

రామ్‌కీ గ్రూపు ఛైర్మన్ శ్రీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి గారు మా ట్రస్టు 8వ వార్షికోత్సవానికి హాజరు కావడం, మా ట్రస్టుకు రూ. 50 వేల విరాళం అందించడం, ఆ తర్వాత కూడా నన్ను అప్పుడప్పుడూ పిలిచి ఉత్సాహపర్చడం, తమ గ్రూపు తరఫున ఓ ఫౌండేషన్ ప్రారంభించాలని చెప్పడం, ఆ బాధ్యతలు నాకే అప్పగించడం అంతా కలలాగా జరిగిపోయింది. నా పేరు చివర బరువైన డిగ్రీలు లేకపోయినా, మా గ్రామస్థాయిలో చిన్నచిన్న కార్యక్రమాలు మినహా సేవావిభాగంలో విశేష అనుభవం లేకపోయినా ఆయన ఎంతో నమ్మకంతో నాకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకూడదని, ఫౌండేషన్‌ను పట్టాలెక్కించాలనీ నేను శక్తివంచన లేకుండా కృషిచేశాను. నా కృషికి తోడు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి ఆళ్ల దాక్షాయణి గారు అండగా నిలవడంతో రామ్‌కీ ఫౌండేషన్ సేవల్ని అంచనాలకు అనుగుణంగా విస్తరించగలిగాం. ఇవి మా అంచనాలు మాత్రమే. మా ఛైర్మన్‌గారి అంచనాలను అందుకోవాలంటే ఫౌండేషన్‌ని ఇంకెన్నో సరిహద్దులు దాటించాల్సి ఉంది.

విధినిర్వహణలో కాస్త బిజీగా మారిన నన్ను ఛైర్మన్ గారే ఓరోజు అడిగారు “ఏమిటీ, ఈ మధ్య ఏమీ రాయడం లేదా?” అని. ఏవేవో కారణాలు చెప్పాను. ప్రేమగా మందలించారు. దాంతో మళ్లీ నా కలం కదిలింది. ఉధృతంగా కాకపోయినా అడపాదడపా రాశాను.

చాలామంది మిత్రుల సూచనలతో, ముఖ్యంగా ఆప్తమిత్రుడు బండ్ల మాధవరావు ప్రోద్బలంతో ఈ సంపుటి వెలువరిస్తున్నాను.

♦ ♦ ♦

ఇప్పుడు నా పరిధి విస్తృతమైంది. విధి నిర్వహణలో భాగంగా మారుమూల ప్రాంతాలకు వెళ్లడం, పేదల్ని కలవడం, ఫౌండేషన్ తరఫున వారికి చేయగలిగింది చేయడం... మరోవైపు సొంత ట్రస్టు కార్యక్రమాల్ని కూడా విస్తృతపరచడం ద్వారా ఎంతో సంతృప్తిని పొందగలుగుతున్నాను. ఈ సంతృప్తి నాకు దక్కడానికి, ఏటా ట్రస్టుకోసం ఎంత వెచ్చిస్తున్నా అభ్యంతరం చెప్పకపోగా మరింతగా నన్ను ఉత్సాహపరుస్తున్న నా శ్రీమతి రాజ్యలక్ష్మికి నేనీ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకోకపోతే నేరం కిందే లెక్క.

మీకో విన్నపం. మీరు నా కవిత్వాన్ని చదవకపోయినా పర్వాలేదు, చివరిమాట మాత్రం వదలకండి. ఏడెనిమిది నిమిషాల విలువైన మీ కాలాన్ని దానికోసం వినియోగించండి. కవిత్వం, సేవానిరతి విషయాల్లో మీనుంచి వచ్చే ఎలాంటి సూచనలనైనా శిరసావహించడానికి సిద్ధంగా ఉన్నాను.

మీ

**ఎమ్వీ రామిరెడ్డి**

# కవితల జాడ


| | | |
|---|---|---|
| 1 | మనిషి జాడ | 09 |
| 2 | గొలుసులు అదృశ్యం కావు | 11 |
| 3 | పురిటి మోసం | 13 |
| 4 | కరుగుతున్న కలల చప్పుడు | 16 |
| 5 | దాహ సంకేతాలు | 18 |
| 6 | ఏటా ఒక పీడకల | 20 |
| 7 | చెవిలో జోరీగ | 22 |
| 8 | 1857 లోకి | 25 |
| 9 | సమూహగానం | 28 |
| 10 | పత్తి తియ్యటం గురించి | 31 |
| 11 | విందు | 34 |
| 12 | గది ఇల్లు | 38 |
| 13 | పొలాల తలాపిన | 40 |
| 14 | నీటిచెర | 43 |
| 15 | చివరిచూపు | 45 |
| 16 | ఎక్కడికి | 47 |

| | | |
|---|---|---|
| 17 | నా వెంట | 49 |
| 18 | వరద తర్వాత | 51 |
| 19 | ఏ దేశమేగినా | 53 |
| 20 | మళ్లీ కొత్తగా | 57 |
| 21 | వెన్నెముక, దిష్టిబొమ్మ మరియు ఊళపాట | 58 |
| 22 | భయకంపం | 61 |
| 23 | ఓటమి ఎదురైనప్పుడు | 63 |
| 24 | ఏకచరణగీతం | 65 |
| 25 | ఒక అకారణ యుద్ధం | 68 |
| 26 | పడిపాదులు | 70 |
| 27 | అతడూ- అరాజ్యమూ | 72 |
| 28 | అతనొస్తాడు | 74 |
| 29 | దేహయాత్ర | 77 |
| | **చేతల్లో నన్ను వెతుక్కుంటూ...** | 85 |

# మనిషి జాడ

వెతుకు
మనిషిని వెతుకు
నీ చుట్టూ దడికట్టిన మనుషుల్ని కాదు
భూమిని ఒరుసుకుంటూ
పడుతూ లేస్తూ నడుస్తూ పరిగెత్తుతూ
బతుకుల్ని నిర్మించుకుంటున్న
లక్షల మనుషుల్ని కాదు
నీ నుంచి నీలోంచి
తప్పిపోయిన మనిషిని వెతుకు

◆ ◆ ◆

నీకు వ్యామోహమంటే శరీరపు రంగు
మాటంటే మసాలా వంటకం
మనిషంటే రూపాయి వాసన
వెతుకు
రంగు, రుచి, వాసనల్లేని స్వచ్ఛమైన ప్రేమను వెతుకు
ఒకానొక వేకువ కిరణాన్ని వెంటబెట్టుకుని
ప్రయాణం ప్రారంభించు
లోకం వాకిట అడుగు పెట్టు
ఎక్కడా నీ నుంచి నువ్వు విడిపోకుండా
అడవుల్ని దాటుకుంటూ

ఆధునిక పట్టణ గర్భాల్ని ఈదుకుంటూ
పచ్చని పల్లెసీమల్ని హత్తుకుంటూ
వరికంకుల పంటసీమల్ని పలకరిస్తూ
ప్రయాణం సాగించు
దారంట మర్రిచెట్ల నీడల్నీ వదలొద్దు
గాలివాటున శరీరంలోకి చొచ్చుకుపోయే
పరిమళాల్ని ఆస్వాదించడం మరవొద్దు
ఉయ్యాలల్లో పసిపిల్లల బోసినవ్వులుంటాయి
ఫుట్‌పాత్‌ల మీద చీకిపోయిన బతుకులుంటాయి
ఆకులు, అలముల థింసా నృత్యాలుంటాయి
వరికళ్లాల మధ్య కొడవళ్ల సయ్యాటలుంటాయి
గేదెల్ని మలేసే కుర్రాళ్ల 'జెండాపై కపిరాజు' పాటలుంటాయి
చీకటి అధ్యాయాల్ని నెత్తిన మోస్తున్న పండుటాకులుంటాయి
దేన్నీ వదలొద్దు
నిన్ను నువ్వు విప్పుకొని అన్నిటినీ లోపలికి పిండుకో
నీ లోపలొక వెన్నెల మైదానం విస్తరిస్తుంది
పాదాల వెంట మందువేసవి నడిచొస్తుంది

♦ ♦ ♦

'గమ్యం' చేరాక మళ్లీ వెతుకు
మనిషిని వెతుకు
నీలోనే వెతుకు నీలో మాత్రమే వెతుకు
పుట్టెడు ప్రేమ, గుప్పెడు దు:ఖం
అదే మనిషి జాడ!

('గమ్యం' సినిమా దర్శకుడు జాగర్లమూడి రాధాకృష్ణ గారికి)

భానుపురి
జూన్ 2008




# గొలుసులు అదృశ్యం కావు

సంకెళ్ల సెగ
మంటల మధ్య దేహం
ఏళ్ల తరబడి శూన్యంతో సహవాసం
కొలిమి తప్ప కమురువాసన తప్ప
ఒయాసిస్సు జాడే కనిపించని ఎడారి నిర్బంధం

♦ ♦ ♦

బయటికొచ్చి ఒళ్లు విరుచుకుంటూ తల పైకెత్తాను
పిట్టలగుంపు ఆకాశాన్ని మోసుకుపోతోంది
ఓ పావురం మేఘాలకు తెల్లరంగు పులుముతోంది
ఆరేళ్ల పిల్లాడు బర్రెల్ని తోలుకుపోతున్నాడు
బిచ్చగాడెవరో వేణువు ఊదుతున్నాడు
అప్రమేయంగా
నా ఊపిరితిత్తుల్లో గాలి
నాలిక మధ్య గిరికీలు కొట్టి ఈలపాటగా వెలికివచ్చింది
చుట్టూ ఒక ప్రపంచం
పువ్వులూ నవ్వులూ మనుషులూ మాటలూ
ఊరూ సెలయేరూ గాలినిండా పాటల హోరూ
ఏటి ఒడ్డున ఈ చివర్నించి ఆ చివరిదాకా
పరుగులు తీశాను
బీట్లో ఉన్న తుమ్మచెట్టు కొమ్మెక్కి

బిగ్గరగా రాగం తీశాను
చేతులు రెండూ పక్కకు చాపగానే
ఆకాశంలో పక్షినయ్యాను

♦ ♦ ♦

బేడీలు తెగినా కటకటాలు మాయం కావు
రెటీనా పట్టుకు వేలాడుతూనే ఉంటాయి
ఆకాశం చేతికందుతున్నా గొలుసులు అదృశ్యం కావు
కాళ్ల కదలికల్ని నిషేధిస్తూనే ఉంటాయి
ఊచల్ని ముక్కలు చేసేకొద్దీ
అవి జరాసంధులవుతూనే ఉంటాయి
ఓ వంక పరవశంగా పాట అల్లుకుపోతున్నా
మంటలు మాత్రం దేహాన్ని కబళిస్తూనే ఉంటాయి

♦ ♦ ♦

బహుశా
గాయం కూడా ప్రాణధాతువేనేమో!

ఆంధ్రజ్యోతి ఆదివారం
26-11-2006



# పురిటిమోసం

మళ్లీ అదే దెబ్బ
ఏటా జరిగే పురిటిమోసం
పచ్చని కలలకు పొదుల్లోనే సమాధులు
బెసగని తొలి అడుగుకోసం
అర్రులు చాస్తున్న వెన్నెముక
వేరుకుళ్లు తెగుల్లా ఎంతకీ వదలని జాడ్యం

♦ ♦ ♦

నష్టాల పద్దులింకా అజ తేలలేదు
గదిలో పురుగుమందుల వాసన పూర్తిగా చావలేదు
పత్తిమండెలు నట్టింటిని ఖాళీ చెయ్యలేదు
అప్పుడే మరో ఏడాది పొడవు వెతలకు శ్రీకారం
వృక్షమూలాల్ని కబళించే వ్యాపార కీటకాల కలకలం
అరకలు సాగే తొలకరి దృశ్యాల్లోనే
ముతక చీకట్లను కలగలిపే యత్నం
నాగేటిచాళ్ల నడుమ
నిస్తేజబీజాలు వెదజల్లే పకడ్బందీ వ్యూహం

♦ ♦ ♦

వాళ్లు
పైపై మెరుపుల తళుకుబెళుకు దేహాలతో
రైళ్లలో ప్రయాణిస్తారు అధికారుల ఆమోదముద్రలతో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1185**

* * *

**Read other books of M.V. Rami Reddy @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=M.V.+Rami+Reddy&id=420**